అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుర్ల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు లబ్ధిని నేరుగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గుర్ల లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ వైఎస్సార్ పశు ఆరోగ్య సేవ అంబులెన్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, పలాస నియోజవర్గం వైసీపీ పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు, సర్పంచ్ రమణమ్మ, ఎంపీటీసీ సూర్యకాంతం, గ్రామ వైసిపి నాయకులు ప్రసాద్, సీతారాం, రమేష్, అప్పలనాయుడు, రమణ, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధుసూదన్, అంబళ్ల చిన్నారావు, బంగారునాయుడు, ఎంపీడీవో కల్యాణి, తహసిల్దార్ పద్మావతి, టీ. రమణాచలం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-గంట్యాడ: రైతుల వద్ద మిగిలి ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ గంట్యాడ మండల టీడీపీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్‌నాయుడు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. స్థానిక కొటారు బిల్లి కూడకి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. రైతుల ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యంతో టార్గెట్ పూర్తయిందని కొనుగోలు చేయకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అవి పంట పొలాల్లోనే ఉండే పరిస్థితి నెలకొన్నాయని తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. తాసిల్దార్ ప్రసన్న రాఘవ కు వినతిపత్రం అందజేశారు

ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆక్రమిస్తే చర్యలు తప్పవ్

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆక్రమిస్తే చర్యలు తప్పవని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి శేషశైలజ అన్నారు.బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని కొట్టక్కి గ్రామానికి చెందిన రైతులు విజయనగరం కలెక్టర్ కార్యాలయం స్పందన లో సీతన్న చెరువు ఆక్రమణకు గురైందని ఫిర్యాదు చేశారు. అందులో భాగంగానే సీతన్న చెరువును పరిశీలించగా ప్రభుత్వ చెరువు కాదని జిరాయితీ అని అన్నారు. అక్కడ ఉన్న లేబౌట్ కు చెరువుకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. అలాగే చెరువులో లే అవుట్ లేదని అన్నారు. చెరువు కొంతమంది పేరుతో ఉందని అన్నారు. అలాగే బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలో 51 గ్రామాలు రిసర్వేలు చేపట్టుగా 13 గ్రామాలలో రీ సర్వే పూర్తయిందన్నారు. మిగతా గ్రామాల్లో కూడా రి సర్వే ను పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ సుబ్బారావు, కొట్టక్కి వీఆర్వో హరిబాబు పాల్గొన్నారు.

మహిళా ఎస్ఐ పై ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల వ్యాఖ్యలు సరికాదు

ఏపీ మహిళా సమాఖ్య జిల్లా నాయకుల ఖండన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కొత్తవలస మహిళా ఎస్.ఐ దేవిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆమె విధులకు ఆటంకం కలిగించిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల తీరుసరికాదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ బీబీ, మండల కార్యదర్శి ఆదిమూలం పార్వతి తదితరులు తీవ్రంగా ఖండించారు. బుధవారం మహిళా సమాఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు అనేక ఉద్యోగాలలో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్నామని గుర్తు చేశారు. మాకు ఏవైనా ఇబ్బందులు వృత్తిపరంగా కలిగినప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మా ఇబ్బందులను ప్రజా ప్రతినిధులకు, మాపై అధికారుల కు మీ వాయిస్ ద్వారా తెలియజేయాల్సి ఉందన్నారు. ఉద్యోగం చేస్తున్న కొత్తవలస ఎస్.ఐ పైనే ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ.. అసభ్యకరంగా మాట్లాడి ఆమె విధులకు భంగం కలిగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రజల కోసం పనిచేయాలని మహిళా సమాఖ్య జిల్లా నేతలు కోరారు.

నెలల తరబడి జీతాలివ్వకపోతే కార్మికులు బతికేదెలా?

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకి, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ కి 3 నెలలుగా జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమని దోచుకుంటున్నారని ఏ.పి మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపడ్డారు. నెలలు తరబడి కార్మికులకు జీతాలు చెల్లించుకుంటే వారు ఏ విధంగా జీవిస్తారని ప్రశ్నించారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లు వ్యవహార శైలి పై అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని అశోక్ మండిపడ్డారు. కాంట్రాక్టర్లు, అధికారుల వ్యవహార శైలిని నిరసిస్తూ బుధవారం జిల్లా సర్వజన ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం అనంతరం సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దశల వారీగా హాస్పిటల్స్ లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ఆసుపత్రులని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ శాంతియుతంగా పోరాటం చేస్తుంటే టి.వి.టి గ్రూప్, స్కాట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లు ఎవరి దన్నో చూసుకుని వర్కర్స్ చేస్తున్న పోరాటాలను చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ప్రభుత్వ సర్వజన, పి. హెచ్.సి, సి. హెచ్.సి, ఏరియా ఆసుపత్రలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16 వేలు, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం జోన్ 1 వారికి రూ.11,912, జోన్-2 వారికి 11162, జోన్ 3 10,912లు జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్స్ జీతభత్యాల విషయం టి.వి.టి గ్రూప్స్, స్కాట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టర్లు చేతిలో పెట్టడం వల్ల పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడంతో ప్రభుత్వాలు పెంచుతున్న ధరల భారాలను తట్టుకోలేక అప్పుల పాలై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత 19 మాసాలు నుంచి పి ఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు పే స్లిప్పులు ద్వారా తెలియజేయకుండా నాటకాలా డుతున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం ఇచ్చిన జీవో ల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్నరోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని హెచ్చరిం చారు. తరువాత జరగబోయే పరిస్థితులకి మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని బుగత అశోక్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రంగ రాజు, జిల్లా కార్యదర్శి పురం అప్పారావు, ఆసుపత్రి పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఏకరువు

పరిష్కారానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భరోసా

విశాలాంధ్ర-వేపాడ: మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశంలో సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు. ముందుగా మండలంలోని అరిగిపాలెం ఎంపీటీసీ టీ.వీ రమణ మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రైవేట్ కు ఎక్కువ ధాన్యం వెళ్ళాయా, ఆర్బికే కేంద్రాల ద్వారా ఎక్కువ ధాన్యం వెల్లాయా అధికారులు చెప్పాలని కోరారు. ప్రభుత్వం రైతు లందరి ధాన్యం కొనుగోలుచేయాలని ఆదేశించినప్పటికీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ముకుందపురం సర్పంచ్ నాగిరెడ్డి కనకరాజు విమర్శించారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా లేక గ్రామాల్లో ఇంకా ధాన్యం బస్తాలు నిల్వచేసి ఉన్నాయని దాంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని సింగారాయి సర్పంచ్ నిరుజోగి వెంకటరావు అన్నారు. అలాగే చినగుడిపాల, వావిలపాడు సర్పంచులు బోజంకి రాము నాయుడు, బీలరాజేశ్వరి రెవెన్యూ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే జగ్గయ్యపేట నుంచి వచ్చిన వంటాకు శ్రీను గ్రామంలోని జగనన్న ఇళ్ళ సమస్యలను ఏకరువు పెట్టారు. అదేవిధంగా జగనన్న కాలనీలకు సంబంధించి విద్యుత్ సమస్యలు, అరిగిపాలెం, సోంపురం గ్రామంలో ఇళ్ళపై 33కేవి లైన్లు వెళ్ళడం వల్ల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, దుళ్ల సన్యాసిరావు తదితరులు సభకు వివరించారు. ఈ సమస్యలన్నింటినీ ఆకళింపు చేసుకొన్న ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్పందిస్తూ సభ్యులు సభ దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఎంపీపీదొగ్గసత్యవంతుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు, జెడ్పీటీసీ ఎస్ అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, నెడ్ క్యాప్ డైరెక్టర్ చలుమూరి పద్మావతి, ఎంపిడిఓ పట్నాయక్, హౌసింగ్ డిఇఇ శ్రీనివాసన్, ఏఈ అప్పలనాయుడు, తహశీల్దార్ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. నెల్లిమర్ల మండలం పెద బూరాడపేట అగ్నిప్రమాద బాధితులను బుధవారం ఎమ్మెల్సీ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన పరిహారం త్వరగా అందేటట్టు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, గ్రామ సర్పంచి తౌడమ్మ, నాయకులు మక్కువ వెంకట రమణ, యడ్ల గోవింద్, మక్కువ చినసత్యం పాల్గొన్నారు.

గొల్లాది ఏరును సందర్శించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-బొబ్బిలి : గత తెలుగు దేశం పార్టీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అప్పటిలో రాష్ట్ర మంత్రిగా ఆర్ వి సుజయ్ కృష్ణ రంగారావు చొరవతో, బాడంగి మండలం కి సంబందించిన గొల్లాది గ్రామంలో గల రెండు మండలాలకి అనుసంధానమైన ఏరు పై బ్రిడ్జ్ ను ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేశారు. వై.సి.పి.ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బ్రిడ్జ్ నిర్మాణంపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెనక్కి మల్లింపు చేసి రెండు మండలాలకు ప్రజలకు తీరని అన్యాయం చేశారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన, టీడీపీ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మం నాయుడు లు ఆ వేదన వ్యక్తం చేశారు. బుధవారం గోల్లాది గ్రామ వద్ద గల ఏరును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రిడ్జ్ ఇప్పటికీ పూర్తికాకపోవడం వల్ల విద్యార్థులకు, వ్యాపారస్థులకు, ఆరోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స కోసం బాధపడే ప్రజలకు,ఇతరత్రా యావన్మంది ప్రజలు కూడా చాలా భాదలు పడుతున్నారని తక్షణమే ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు కోసం నిధులు మంజూరు చేసి పనులు త్వరగతిలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

వసతిగృహ విద్యార్థినుల అస్వస్థతకు కారకులను తక్షణమే సస్పెండ్ చేయాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : జిల్లాలో ఉన్న కొత్తవలస మండల కేంద్రంలో కలుషిత ఆహారం తినడంతో 24 మంది విద్యార్థినుల అస్వస్థతకు కారణమైన హాస్టల్ వార్డెన్ ను, సిబ్బందిను సస్పెండ్ చేయాలని కోరుతూ బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో గణపతిరావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష/కార్యదర్శులు ఎస్.సునీల్, ఎన్.నాగభూషణం మాట్లాడుతూ వసతిగృహంలో హాస్టల్ వార్డెన్, అక్కడున్న సిబ్బంది రాత్రి వండిన ఆహారాన్ని ఉదయం పులిహోర చేసి విద్యార్థులకు ఉదయం పెట్టడం వల్ల 24 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని 13మంది విద్యార్థులు కోలుకోగా ఇంకా 11మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం ఎస్‌కోట ప్రభుత్వ ఆసుపత్రికి కి తరలించారని ఇలాంటి పరిస్థితి తీసుకొచ్చిన అక్కడున్న సిబ్బందిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు అలాగే హాస్టల్ పరిధిలో ఉన్న నేలబావి నీళ్లు తాగి చాలామంది విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని నాణ్యమైన భోజనాలు అందించడంలో హాస్టల్ వార్డెన్ లోపం ఉందన్నారు. ముం దురోజు వండిన ఆహారాన్ని మరుసటి రోజు పెట్టడం వల్లే ఇలాంటి పరిస్థితి కి కారణ మైందని, నేలబావిని పూడ్చి మంచినీరు సదుపాయం కల్పించా లన్నారు. అలాగే అస్వ స్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్యం సదుపాయం కల్పించాలని హాస్టల్ వార్డెన్, సిబ్బందిని వెంటనే తక్షణమే సస్పెండ్ చేయాలని హాస్టల్లో మౌలిక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడున్న విద్యార్థులు అందరికీ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

జాబ్ మేళాలో 110 మంది ఎంపిక

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధ వారం నిర్వహించిన జాబ్ మేళాలో 110 మంది ఎంపికయ్యారు. గజపతినగరం ఎస్సై సిహెచ్ గంగరాజు పర్యవేక్షణ లో జీఎంఆర్, జీవీకే మేనేజర్ హనుమంతరావు ఈ జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాలో 210 మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 110 మంది ఎంపికయ్యారు. 70మంది రక్షా సెక్యూరిటీ ఉద్యోగానికి, 40 మంది జీవీకే సెక్యూరిటీ కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ఎస్ఐ గంగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు.

జేఈఈ మెయిన్స్‌కి అళ్ల భార్గవి విజయఢంకా

99.357 శాతం సాధించిన భోగాపురం విద్యార్థిని

విశాలాంధ్ర-భోగాపురం: జాతీయస్థాయి ఐఐటీలు ఎన్ఐటీలు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ మెయిన్స్ తొలివిడత ఫలితాల్లో భోగాపురం గ్రామానికి చెందిన ఆళ్ల భార్గవి విజయఢంకా మోగించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం జనవరి ఆడిషన్ వెలువరించిన ఫలితాలలో ఆళ్ల భార్గవి నూటికి 99.357 శాతం సాధించింది. ఈమె ప్రస్తుతం వైజాగ్ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. ఈమె తల్లిదండ్రులు ఆళ్ళ, శ్రీధర్, రమణమ్మలు భార్గవి సాధించిన విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

పలువురి సీఎఫ్ లకు ఎంపీపీ అభినందనలు

విశాలాంధ్ర-వంగర: మండలంలోని స్థానిక ఎంపీడీఓ ఆఫీసులో బుధవారం ఐకేపీ సిబ్బంది సీఎఫ్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ యూ. సురేష్ ముఖర్జీ పాల్గొని మాట్లాడుతూ, స్త్రీనిధి రుణాలు ఆయా గ్రామాల్లో మహిళలకు చేయూత ఇచ్చుటకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని ఈ రుణాలను మహిళలకు అందజేయడంలో సీఎఫ్ లు కీలకమైన పాత్ర ఉందని అన్నారు. స్త్రీనిధి రుణాలు మంజూరులో చొరవచూపిన సీఎఫ్ లు వంగర బి.ప్రియాంక, అరసడ, నవిరి గౌరి, కొనంగిపడు సుకరత్నం, కింజంగి, లక్ష్మీ, మద్దివలస, చిన్నయ్యలకు ఎంపీపీ. యూ. సురేష్ ముఖర్జీ చేతులమీదుగా,ఎపి. చిరంజీవి, ఎపిఎం చక్రపాణి, మండల మహిళ అధ్యక్షురాలు కె. భగవతి, క్లస్టర్ స్త్రీ నిధి అధికారి సుధాకర్, ఎల్సీ, అప్పలనా యుడు, ఎఫ్బిఓ, గోవింద్,లు సీఎఫ్‌లుగా మంచి సేవలందిస్తున్న వీరికి బహుమతులు ఇచ్చి సత్కారం చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గిరిజన ఉత్పత్తులను విడివికే లకు విక్రయించండి : ఏపీఎం సింహాచలం

విశాలాంధ్ర -సాలూరు రూరల్: గిరిజనులకు లభించే అటవీఫలాలు, పండించే పంటలైన చిరుధాన్యాలు, పసుపు, జీడిమామిడి పంటలను వన్‌ధన వికాస కేంద్రాలకు అమ్మాలని వెలుగు ఎపిఎం జి.సింహాచలం కోరారు. బుధవారం కొఠియా, పట్టుచెన్నూరు గ్రామాలకు పోవు మార్గం మధ్యలో ఉన్న మామిడిచెట్టు వద్ద గిరిజన మహిళలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పిఓ సూచన మేరకు గడిచిన ఏడాది కొనుగోలు చేసినట్లే ఈ ఏడాది కూడా గిరిజనుల నుంచి పసుపు,చింతపండు,అపరాలను విడివికే ల ద్వారా కొనుగోలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఆయా పంటలు ఎంత మొత్తంలో లభిస్తాయో విఓఏల ద్వారా సర్వేచేయటం జరిగిందన్నారు. సమావేశంలో కొదమ, చోర పట్టు చెన్నూరు, పగులు చెన్నూరు, చింతలవలస,డోలియాంబ, కోనదొర, ఎగువ మెండి గ్రామాల గిరిజన మహిళలు, సిసీలు కృష్ణవేణి, నిర్మల, సంజీవరావు, రామకృష్ణ, అనిల్, శ్రీనివాసరావు మరియు విఓఏ లు పాల్గొన్నారు.

గొత్తిలి లో వైద్య శిబిరం...



విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని పెద్ద గొత్తిలి లో 104 ఆధ్వర్యంలో బుధ వారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నిర్వహించారు, ఈ సందర్భంగా మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని బి. ప్రజ్ఞ 72 మందికి వైద్య సేవలు అందించారు, అనంతరం పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు, పరిసరాల శుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి లలిత, హెల్త్ విజిటర్ భారతి, ఈవో సత్య రాజు, హెల్త్ అసిస్టెంట్ రామారావు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఐటీడీఏలో గిరి గ్రీవెన్స్ నిర్వహించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం ఐటిడిఏ లో గిరి గ్రీవెన్స్ నిర్వహించాలని పలు గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ సందర్భం గా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ గిరిజన సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. పార్వతీపురం ఐటిడిఏ లో పీఓ ఆధ్వర్యంలో పార్వతీపురం, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో ఉన్న గిరిజనుల కోసం ప్రత్యేకంగా స్పందన నిర్వహించాలని అన్నారు. గిరిజన గ్రామాలకు ప్రభుత్వ బస్సులు నడపాలని శిథిలమైన పాఠశాల భవనాలను తొలగించాలన్నారు. ఈ విషయాలపై ఇదివరకే కలెక్టరేట్ కార్యాలయంలో పార్వతీపురం ఐటిడిఏ పీఓకి వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పల్ల సురేష్ గిరిజన విద్యార్థి సంఘం దుక్క సీతారాం గిరిజన సమాఖ్య ఆరిక చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ప్రతి ఒక్కరూ అప్ డేట్ కలిగిన ఆధార్ పొందుటకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఆధార్ అప్ డేట్ చేయడంపై గ్రామ, వార్డు సచివాలయ విభాగం ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యా, వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి చిన్నారుల ఆధార్ ల నమోదు, అప్ డేట్ చేయాలని చెప్పారు. గ్రామాల వారీగా ఉన్న పెండింగ్ జాబితా అందించాలని ఆధార్ అధీకృత సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్‌ను కోరారు. ఆధార్ అధీకృత సంస్థ (యుఐడిఏఐ) ప్రాజెక్ట్ మేనేజర్ జి.గిరీష్ మాట్లాడుతూ ఆధార్ ను ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి విధిగా అప్ డేట్ చేయాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉండి, కొత్తగా ఆధార్ పొందుటకు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కేంద్రానికి వెళ్ళాలన్నారు. జిల్లాలో 123 ఆధార్ కేంద్రాలు నడుస్తున్నాయని చెప్పారు. జన్మిస్తున్న శిశువులు, పాఠశాల, కళాశాలలలో చదువుతున్న విద్యార్థులు, ఇంకా కొంతమంది ఆధార్ నమోదు, అప్‌డేట్ చేయడం పెండింగ్ లో ఉందని చెప్పారు. జిల్లాలో 3.50 లక్షల మంది నమోదు, ధృవీకరణ పత్రాలు అప్ డేట్ పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. ఆసుపత్రుల్లో శిశు జననాల నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఉన్న బ్యాంకు శాఖలలో కనీసం 10 శాతం శాఖలలో ఆధార్ కేంద్రాలు ఉండాలని ఆయన చెప్పారు. ఆధార్ లో మొబైల్ ఫోన్ నంబరు విధిగా అప్ డేట్ చేయాలని సూచించారు. ఆధార్ అప్ డేట్ సమయంలో నకిలీ ధృవీకరణ పత్రాలు, గెజిటెడ్ అధికారుల ధృవీకరణ వస్తున్న సందర్భాలు ఉన్నాయని వాటిపై అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. నకిలీ పత్రాలతో ఆధార్ కార్డు మార్పు చేసి భూముల రిజిస్ట్రేషన్ వంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని సూచించారు. దివ్యాంగులు, కుష్టు వ్యాధి గ్రస్తులు తదితర విభాగాలకు చెందిన వ్యక్తులకు కేవలం ముఖ గుర్తింపు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ వలన వన్ నేషన్ వన్ రేషన్ కార్డు, వెయ్యి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ఉపకార వేతనాలు పొందడం సులభతరం అవుతుందని అన్నారు. ఆధార్ సంఖ్యను ప్రదర్శించారని, అవసరం మేరకు మాస్క్ డు ఆధార్ కార్డు మాత్రమే ప్రదర్శించాలని తెలిపారు. హైకోర్టు అనుమతిమేరకు మాత్రమే ఒకవ్యక్తి వివరాలు వెల్లడించాలని, ఈమేరకు ప్రభుత్వం గెజిట్ ను విడుదల చేసిందని,ఇది 2022 అక్టోబర్ నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, గ్రామ, వార్డు సచివాలయ సమన్వయ అధికారి వాండ్రంగి చిట్టిబాబు, డి.ఎస్.పి ఏ.సుభాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, పాలకొండ డివిజనల్ అభివృద్ధి అధికారి గోపాల కృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్ మూర్తి, ఇన్ ఛార్జ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, ఇన్ ఛార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పక్కాగా నిర్వహించాలి : జేసీ ఆనంద్

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీసర్వేను పక్కాగా నిర్వహించాలని సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్ తెలిపారు. రీసర్వేకు సంబంధించి ప్రతిమండలానికి ప్రత్యేకంగా నియమించిన డిప్యూటీ తహ శీల్దార్ల కు కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన వర్కుషాపులో ఆయన పాల్గొన్నారు. ఈవర్కు షాపులో ఆయన మాట్లాడుతూ సుమారు వందసంవత్సరాల తరువాత ఇప్పుడు భూముల సర్వే జరుగుతుందని, ఇప్పుడు తయారు చేసిన సర్వేరికార్డులే రానున్న వంద సంవత్సరాలకు ప్రామాణికమని తెలిపారు. కావున పక్కాగా సర్వే నిర్వహించి సాగుదారులకు తప్పులులేని భూ హక్కు పత్రాలను అందించాలని తెలిపారు. సర్వే కు సంబంధించి ప్రాథమికంగా తయారుచేసే రికార్డులే కీలకకమని, ఫీల్డ్‌లో భూమిపై సాగులో ఉన్నవారి వివరాలు పక్కాగా నమోదుచేయాలన్నారు. మ్యుటేషన్స్, పంపకాలు మొదలైనవి ప్రాదమిక దశలోనే పూర్తిచేస్తే పని సులభతరమవుతుందని, తరువాత కరెక్షన్స్ కు అవకాశం ఉండదన్నారు. మొదటిదశలో విలేజి, హేబిటేషను సరిహద్దులు గుర్తించాలని, అదేవిధంగా ప్రభుత్వ భూములకు కూడా సరిహద్దులను గుర్తించి, వివరాలను ముందుగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే జరుగువిధానంపై అవగాహన కల్పించి, డిప్యూటీ తహశీల్దార్లు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేసారు. కార్యక్రమంలో ఎస్.ఐ.సి.ఇ డివిజినల్ మేనేజరు మూర్తి, డిహెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, డిఐఒ రామకృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

సాలూరులో మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఈ నెల 17న మెగా జాబ్ మేళాను ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాలూరు లో నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్, సీడ్‌ఏపి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్, డక్కన్ ఫైన్ కెమికల్స్, అపోలో ఫార్మసీ, హెల్ప్ యువర్ నీడ్స్, హీల్ మై ఫ్యామిలీ హెల్త్ కేర్, ప్లాటినం మోటార్స్, ఎస్.బి.ఐ కార్డ్స్ (టీమ్ లీజ్), పేటియం, సంగీత మొబైల్స్, డిక్సన్ టెక్నాలజీస్, డైకిన్ ఎ.సి. మాన్యుఫాక్చరర్స్, ముత్తూట్స్ ఫైనాన్స్, మదర్ అండ్ ఫాదర్స్ హోమ్ నర్సింగ్ సర్వీసెస్ అనే 13 కంపెనీలు ఇందులో పాల్గొంటున్నాయని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయి కుమార్ చెప్పారు. 935 ఉద్యోగాల భర్తికి ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారన్నారు. కంపెనీలు ట్రైనీ ఉద్యోగాల నుండి ఫార్మసిస్ట్, ఎక్జిక్యూటివ్, రిలేషన్ ఎక్జిక్యూటివ్, ఫీల్డ్ మేనేజర్, సేల్స్ ఎక్జిక్యూటివ్, ప్రొడక్షన్ తదితర ఉద్యోగాలలో నియామకాలు చేపట్టనున్నాయన్నారు. రూ.10 నుండి 30 వేల వరకు వేతనాలు లభించే ఉద్యోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల పురుషులు, మహిళలు మేళాకు అర్హులని చెప్పారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ వారి విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఇందుకు అర్హులని అన్నారు. అభ్యర్థులు రిజిస్టరు చేసుకోవాలని కోరారు. వివరాలకు 6305110947, 8555909899, 6303493720 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.ఈ అవకాశాన్ని మన్యం జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కోన పాఠశాలలో ఆహారం వికటించి 34 మంది విద్యార్థులకు అస్వస్థత

అధికారుల స్పందనతో అంతాక్షేమమే...

విశాలాంధ్ర-మక్కువ/పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో మక్కువ మండలంలోని కోన గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకం వికటించి ఒక్కసారిగా 34మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఒక్కసారి అందరిలో ఆందోళన నెలకొంది. ఎక్కువమంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. హుటాహుటిన తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని వారినిదగ్గరలో ఉండే శంబర, మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వైద్య సహాయం అందజేసారు. ఉడికీఉడకని ఆహారం పెట్టడంతోపాటు, నీటి కలుషితం, చుట్టుపక్కల దయనీయ వాతావరణం వల్ల ఈ సంఘటన జరిగినట్లు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలిపారు. హెచ్‌ఎం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని,ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

విద్యార్థుల అస్వస్థతపై వెంటనే స్పందించిన కలెక్టర్

కోనగ్రామంలోని పాఠశాలలో జరిగిన సంఘటన తెలుసుకున్న వెంటనే కలెక్టర్ నిషాంత్ కుమార్ తక్షణం స్పందించి వైద్య ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల అస్వస్థతపై వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, తహశీల్దార్ లను హుటాహుటిన పాఠశాలకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సంఘటనపై డిప్యూటీ సీఎం పి.రాజన్నదొర వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా వైద్యఅధికారిని ఆదేశించారు. విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.జగన్నాథరావు, తదితర్లు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



విశాలాంధ్ర-పాలకొండ: ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా, మొట్ట మొదటి జిల్లా మహాసభలను జయ ప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు. బుధవారం ఎస్‌వీఆర్ డిగ్రీ కాలేజీ ఆవరణంలో జి. అప్పలనాయుడు అధ్యక్షతన సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రైతులు ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం అయిందని, రైతులతో దాగుడు మూతలు ఆడుతుందని దీని కారణంగా, రైసు మిల్లులు దోపిడీకి తెరలేపారని ఇదే అదనుగా మిల్లర్ల రైతుల వద్ద ధాన్యాన్ని అడ్డుగోలుగా దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ గ్రామంలో రైతుల వద్ద నుంచి రైతు సంఘం సభ్యత్వం చేర్పించాలని, మార్చి నెలలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ మహాసభలు జరపాలని సమావేశం తీర్మానం చేసింది. అలాగే గురువారం జిల్లా కలెక్టర్‌కు రైతు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞాపన పత్రాలు ఇచ్చి ధాన్యం కొనుగోలుపై, మిల్లర్ల దోపిడీపై చర్యలు చేపట్టాలని కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 13 నుంచి 20వ తేదీ వరకు రైతుభరోసా కేంద్రాల వద్ద నిరసనలు తెలపడం, 25 నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన లు తెలపడం, ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రైతు నాయకులు కె. రామ్మూర్తి నాయుడు, బీవీరమణ, వి. శంకరరావు, వి. రమణమూర్తి, పిట్ట రమణ, జాగాల వెంకటరమణ, నల్ల రాము, వి. కూర్మారావు, సింహాచలం, సతివాడ శిమ్మినాయుడు నాయుడు పాల్గొన్నారు.

మన్యంలో వింత దూడ జననం

ఆసక్తిగా దూడను తిలకించిన ప్రజలు

విశాలాంధ్ర-సీతంపేట: మండలం, కొత్త పనుకు వలస గ్రామంలో శివాల తిరుపతిరావుకు చెందిన ఆవు బుధవారం వింత ఆవు దూడను జన్మ నిచ్చింది. ఈ దూడ పుట్టిన వెంటనే మరణించింది .దూడకు తలభాగం లేకుండా ఏనుగు పిల్లవలె ఆకారంతో జన్మించడంతో చుట్టుపక్కల ప్రజలందరూ ఆ దూడను చూచుటకు వచ్చారు సీతంపేట పశు వైద్య శాఖ అధికారులు నేతృత్వంలో ఆవుకు చికిత్స చేసి దూడను బయటకు తీసినప్పటికీ దూడ మరణించింది ఆవు ఆరోగ్యంగా ఉందని తెలిపారు.

గుళిచోడి సాగు విధానంతో చోడిపంట అధిక దిగుబడి

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: గుళిచోడి సాగు పద్ధతి ద్వారా చోడి పంట దిగుబడిని రెట్టింపు చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని కేసలి గ్రామంలో రైతు మీసాల మోహన్ రావు పొలంలో ప్రయోగాత్మకంగా గులిచోడి సాగు పద్ధతిని రైతులకు బుధవారం వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామూలు సాంప్రదాయ చోడి పంట సాగు విధానం కంటే గులిచోడి పద్ధతి ద్వారా దిగుబడులు రెట్టింపు చేసుకోవచ్చని ఈ విధానం అతి సులువైనదిని అన్నారు. అంతేకాక తక్కువ సాగు ఖర్చుతో తక్కువ నీటి వినియోగం తో ఎక్కువ చోడి పంట దిగుబడి పొందే విధానమని అన్నారు. గులిచోడి సాగు విధానాన్ని రైతులకు కూలంకశంగా వివరించారు. ముందుగా ఎత్తైన నారుమడిని తయారు చేసుకుని ఎకరానికి అరకిలో విత్తనాన్ని పలచగా నారు పోసుకోవాలి. 12 నుండి 15 రోజుల వయసున్న నారును నాటుకోవాలన్నారు. ముందుగా ప్రధాన పొలాన్ని మెత్తగా దమ్ము చేసి ఎలాంటి కలుపు లేకుండా సిద్ధం చేసి అడుగు లేదా అడుగున్నర దూరంలో ఒకటి లేదా రెండు మొనలను మాత్రమే నాటు కోవాలని తెలిపారు. 15 రోజులు 30 రోజులు మరియు 45 రోజులు సమయంలో ఎకరానికి 200 లీటర్ల ధృవ జీవామృతాన్ని పంటకు క్రమం తప్పక అందించాలని అన్నారు. అలాగే నాటిన 15 రోజులు మరియు 30 రోజుల కు రెండుసార్లు కోన లీడర్ లేదా సైకిల్ లీడర్ సహాయంతో కలుపు తీయాలి ఈ విధానంలో ఎకరానికి 15 నుండి 20 బస్తాల దిగుబడి వస్తున్నట్లుగా ప్రయోగపూర్వకంగా నిరూపితమైందని చోడి పంట సాగు చేసే రైతులు ఈ విధానం అనుసరించాలని వ్యవసాయ అధికారి కోరారు. కార్య క్రమంలో గ్రామ పెద్దలు సత్తారపు రాము ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ తిరుపతి నాయుడు సురేష్, అజయ్ కుమార్ వి ఏ ఏ రాకేష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

ఒక ఆటో, ఐదు ద్విచక్రవాహనాలకు 10న వేలం

విశాలాంధ్ర-మక్కువ: స్థానిక పోలీస్‌స్టేషన్లో మద్యం పట్టివేతకు సంబంధించి ఆటో, ఐదు ద్విచక్రవాహనాలను సీజ్‌చేసినట్టు ఎస్ఐ పైడిరాజు తెలిపారు. వీటిని ఈనెల 10న మక్కువ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం వేయబడునని ఎస్సై తెలిపారు. వేలంలో పాల్గొనే వారు శుక్రవారం ఉదయం 10 గంటలకు మక్కువ పోలీస్‌స్టేషన్లో ఆధార్ కార్డు తో హాజరుకావాలని ఎస్ తెలిపారు.

పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసిన జగన్‌రెడ్డి

విశాలాంధ్ర - వేపాడ /లక్కవరపుకోట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేయడంతో పాటు పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారని శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. బుధ వారం మండల కేంద్రమైన లక్కవర పుకోటలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు తెలుగు యువత సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పాల రాంప్రసాద్‌లు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జగన్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేస్తున్న వివరాల మెమోరెండమ్ పత్రాలను మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థుల విదేశీ విద్యకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రన్న పాలనలో 4,923 మంది ఉంటే, జగన్ పరిపాలనలో కేవలం 213 మంది మాత్రమే పేద విద్యార్థులు విదేశీ విద్యను అభ్య సించిం చారని తెలిపారు. అదేవిధంగా సంపూర్ణ వర్గాల తో సమానంగా బడుగు బలహీన వర్గా ల్లోనూ ప్రతిభావంతులు ఉన్నారని, వారందరికీ కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించ డమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వమే విదేశీ విద్యను అమలు చేసిందని గుర్తుచేశారు. మహాత్మాగాంధీ విగ్రహాము వద్ద పేద విద్యార్థులకు విదేశీ విద్యను పూర్తిస్థాయిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల్లో బాగా చదువుకొన్న పేద విద్యార్థులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, తెలుగుయువత, ఐటీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ మరియు టీడీపీ నాయకులందరూ ప్లకార్డ్స్ పట్టుకొని నిరసనలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్క వరపుకోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, కొట్యాడ ఈశ్వర రావు, లక్కవరపు కోట మండల పార్టీ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథు రాజేష్, నియోజక వర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ మళ్ళా రామకృష్ణ, వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, వెలమ కార్పొరేట్ డైరెక్టర్ కోటాన విజయ్ కుమార్, నాయకులు నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, అక్కిరెడ్డి రమణ, గొర్రి పోటు ప్రసాద్, కోళ్ల రామునాయుడు, జాగరపు ఆది నారాయణ, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

పతివాడను కలిసిన కిమిడి

విశాలాంధ్ర - పూసపాటిరేగ : నియోజకవర్గ ఇంచార్జ్ పదవి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడు నుంచి కర్రోతు బంగారాజుకు అప్పగించడంపై అసంతృప్తితో ఉన్న పతివాడ ఫ్యామిలీని స్వగృహమైన చల్లవాని తోటలో విజయనగరం జిల్లా టీడీపి జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మాజీ మంత్రి వర్యులు పతివాడ నారాయణ స్వామి నాయుడు ని మర్యాద పూర్వకంగా కలసి పార్టీ కి సంభందంచిన విశయాల పై సుదీర్ఘంగా చర్చించి, తగిన భరోసా ఇచ్చారని విశ్వసనీయవర్గాల సమాచారం.

విజయవంతమైన వైద్య శిబిరం

విశాలాంధ్ర - గంట్యాడ : మండలం లోని రామ వరం గ్రామంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా 80 మంది రోగులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు వంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగు తుందని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రోగులు తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాలు తయారు చేయండి

విశాలాంధ్ర - పాలకొండ : అసైన్డ్ భూ ములకు హక్కు వ త్రాలు తయారు చేయాలని తహశీల్దార్ వి. సోమేశ్వర రావు పేర్కొన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సర్వే శత శాతం పూర్తి అయిందని, వాటికి సంబంధించిన భూ హక్కు పత్రాలు తయారు చేయాలని, ఏవిధమైన తప్పులు దొర్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని రైతుల హక్కు పత్రాలను తయారు చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు డిప్యూటీ తహశీల్దార్ బుచ్చిబాబు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

ఏజెన్సీ సంతలను సుందరీకరించాలి

విశాలాంధ్ర - సీతంపేట : ఏజెన్సీ ప్రాంతంలో గల ధోని భాయ్, కసిమి, పుతిక వలస, మర్రిపాడు, పోల్ల సంతలను ఐటి డిఏ అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తిరుపతిరావు తెలిపారు. సంతల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు గిరిజన కు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, అటవీ ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని స్థానిక ఎస్ఐ బి.సురేంద్ర నాయుడు విద్యా ర్థులకు సూచించారు. బుధవారం వెంకటేశ్వర డైట్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం మత్తు పదార్థాలపై గోడ పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస అయితే జీవితం అంధకారం అవుతుందని అన్నారు. అలాగే మత్తు పదార్థాలు తీసుకున్న. అక్రమ రవాణా చేసిన. విద్యార్థుల వద్ద దాచి ఉంచిన నేరం అవుతుందని, అలాగే కేసులు నమోదు చేసి జైలుకు పంపించవలసి వస్తుందని యువతను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

రేగిడి : యువత చెడు వ్యసనాలకు బానిస కారాదని ఎస్సై ఈ. శ్రీనివాసరావు అన్నారు. రేగిడి మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో బుధవారం డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లొద్దని తెలిపారు. అలాగే తల్లిదండ్రులకు, స్నేహితులకు డ్రగ్స్ వినియోగిస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని అవగాహన కల్పించారు. అనంతరం గోడ పత్రికను అతికించారు. వీరితోపాటు హెచ్ఎమ్ రామినాయుడు ఉన్నారు.

పుణ్యగిరి గెడ్డను ఆక్రమణల నుండి కాపాడండి..

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పట్టణంలోని పుణ్యగిరి కొండల నుండి ప్రవహించే జీవధార పుణ్యగిరి గెడ్డను ఆక్రమణల నుంచి కాపాడాలని రజక సంఘం ఆధ్వర్యంలో రజకులు బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ రజక సంఘం అధ్యక్షుడు రేగలబంద చిట్టిబాబు మాట్లాడుతూ గత 60 ఏళ్లగా పట్టణ రజకులు పట్టణంలోని పుణ్యగిరి రోడ్డులో శివాలయం వెనుక భాగంలో ఉన్న పుణ్యగిరి గెడ్డలో బట్టలు ఉతుక్కుంటూ సుమారు 60 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారని, కానీ నేడు ఆ గెడ్డను ఆనుకుని ఉన్న జిరాయితి భూములవాళ్లు పుణ్యగిరి గెడ్డను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి గెడ్డలో ఉన్న చెట్లను తొలగించి, ఏళ్లుగా బట్టలు ఉతుక్కుంటూ జీవనం సాగిస్తున్న రజకులకు చెందిన బట్టలు ఉతికే బల్లలను, నేల బావిలను మట్టితో కప్పి పుణ్యగిరి గెడ్డను ఆక్రమిస్తున్నారని, రజకుల బ్రతుకుతెరువుకు భంగం కల్పిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పుణ్యగిరి గెడ్డ ఆక్రమణ విషయమై విచారణ నిమిత్తం వచ్చిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే బి.ఎన్.ఎస్. ప్రసాద్‌ని వివరణ కోరగా పుణ్యగిరి గెడ్డ ఆక్రమణలకు గురైన మాట వాస్తవమేనని, గెడ్డను సర్వే చేసి ఆక్రమణలకు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేస్తామని అన్నారు.

ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి లోకేష్‌కు లేదు



విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి భయం అంటే ఏమిటో చూపిస్తాను అంటూ, తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రకటన ఇవ్వడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు నారా లోకేష్ చేసిన ఆరోపణలను ఖండించారు. బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు లోకేష్ మాట్లాడుతూ ఉండడం రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని అన్నారు. వర్ధంతికి జయంతికి కూడా తేడా తెలియని లోకేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణారావు, టౌన్ సచివాలయాల కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, కుసుమూరు సర్పంచ్ తెంటు సత్యంనాయుడు, రామభద్రపురం వైసీపీ యూత్ అధ్యక్షులు పత్తిగుల్ల ఏకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గ శాసన సభ్యులు, ఇన్చార్జిలచే నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ప్రతీ నియోజకవర్గంలో గుర్తించిన సమస్యల తక్షణ పరిష్కారానికి ఒక్కో సచివాలయానికి 20 లక్షల రూపాయలు చొప్పున జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిన సంగతి అందరికీ తెలిసినదే, ఇదీలాఉండగా వెనుకబడిన ఎస్సి, ఎస్టీ నియోజకవర్గాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అభివృద్ధి నిధులను 20 లక్షల నుంచి 40 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం రెట్టింపు చేసిన శుభ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం (ఎస్సి) ప్రజల తరుపున స్థానిక ఎమ్మెల్యే శ్రీ అలజంగి జోగారావు బుదవారం కలెక్టర్ నిషాంత్ కుమర్ నీ కలెక్టర్ కార్యాలయంలో ధన్యవాదములు తెలియచేశారు. వెనుకబడిన ఎస్సి, ఎస్టీ నియోజకవర్గాలను మరింత అభివృద్ధి చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అభివృద్ధి నిధులు రెట్టింపు చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన కలెక్టర్ సేవలను ప్రశంసిస్తూ నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ యాండ్రాపు తిరుపతిరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వానపల్లి శంకరరావు, వైసీపీ సీనియర్ నాయకులు మువ్వల సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాకై పోరాటానికి సిద్ధం కావాలి : ఆమ్ ఆద్మీ

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదని, దీనిపై కేంద్రాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, పార్లమెంట్‌లో మాట్లా డిన ఎంపీ విజయసాయిరెడ్డి ఢిల్లీ వేదికగా పోరాటానికి ఎంపీలంతా సిద్ధం కావాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయా నంద్ బుధ వారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక హోదా సాధనకైపోరాటమే శరణ్యమని, దీనిపై అధికార పార్టీ అఖిలపక్షం ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రయోజ నాల కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడేందుకు తాము సిద్ధమని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందని, ప్రతి దానికి కేంద్రం వైపు చూడాల్సిన దయనీయ పరిస్థితి నెలకొని వుందని, రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రత్యేక హెూదా అవసరమని అన్నారు.

104 జిల్లా మేనేజర్‌గా దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో 104 వాహనాల జిల్లా మేనేజరుగా పూసర్ల వెంకట దుర్గాప్రసాద్ బుధ వారం బాధ్యతలు చేప ట్టారు. విజయనగరం జిల్లాలో పనిచేస్తూ పదోన్నతిపై జిల్లా మేనేజర్‌గా నియమితులు అయ్యారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. 104 వాహన సేవలు బాగా మెరుగుపడాలని, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

తంగుడిబిల్లిలో బెల్టుషాపుపై పోలీసుల దాడి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లిలో బెల్టు షాపుపై బుధవారం పోలీసులు దాడి చేశారు. దాడిలో 34 బాటిల్స్ ను స్వాధీనం చేసుకోవడంతో పాటు వ్యక్తిని అదుపులో తీసుకున్నామని ఎస్ఐ పి.నారాయణరావు వెల్లడించారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని చెప్పారు. బెల్టుషాపుల నిర్వహణపై నిఘా పెట్టినట్లు చెప్పారు. దాడిలో ఎఎస్ఐ కనకరాజు, హెడ్ కానిస్టేబుల్ గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన దొంగ అరెస్టు

విశాలాంధ్ర- విజయనగరం క్రైమ్ : విజయనగరం పట్టణానికి చెందిన బార్ యజమాని రాధాకృష్ణ వరప్రసాద్ పై గత నెల 23న దాడి చేసి అతని వద్ద నుంచి 1,60,620 రూపాయలు నగదు తో పాటు వాచి వెండి చైన్ ను దోచుకున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు 1వ పట్నిస్ బి వెంకటరావు బుధవారం తెలిపారు. బాధితుడు వరప్రసాద్ గత నెల 23వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో బార్ లో అమ్మిన సొమ్మును తీసుకొని ఇంటికి వెళుతున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు తన అడ్డగించి తనపై దాడి చేసి దోపిడీకి పాల్పడినట్లు ఫోటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తుండగా సిఐ వెంకట్రావుకు అందరి సమాచారం మేరకు బుధవారం బొండాడ వీధికి చెందిన ముత్యాల ప్రసాద్ ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించడంతో అదుపులోకి తీసుకొని, నిందితుని వద్దనుండి వాచీ తో పాటు వెండి గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడు అదుపులో తీసుకోవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఎస్సై అశోక్ కుమార్, హెచ్ సి. ఎం.అచ్చిరాజు తోపాటు పిసీలు పి.శివకుమార్, టి.శ్రీనివాసరావును సిఐ అభినందించారు.

తుమ్మిక పల్లిలో ఫామిలీ డాక్టర్ వైద్య సేవలు

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని తుమ్మిక పల్లి గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు నిర్వహించారు. మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ రెడ్డి 72 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన రోగుల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్వాడి పాఠశాల కేంద్రాలను సందర్శించి ఆరోగ్యంపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

మండలంలోని తుమ్మిక పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఏపీవో సిహెచ్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధర లభించేలా పనులు చేయాలని కోరారు. అనంతరం వేతన దారుల మస్తార్లను పరిశీలించారు.

బీజేపీ ఎంపీని పదవి నుండి బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సతీ సహగమనం గొప్ప ఆచారమని కొనియాడిన బీజేపీ ఎం.పి చంద్రప్రకాష్ జోషిని పదవి నుండి బర్తరఫ్ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పి.రమణమ్మ, ఎస్.పుణ్యవతి పత్రికాముఖంగా తెలియజేసారు. బిజెపి ఎం.పిచంద్రప్రకాష్ జోషి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చప్రారంభిస్తూ సతీ సహగమనం గొప్ప ఆచారమని కీర్తించడం సిగ్గుచేటని అన్నారు. సాంరాజారామ్ మోహనరావు, వీరేశలింగం దురాశారాలకు వ్యతిరేకంగా పోరాడితే బిజెపిపాలకులు ఎం.పిలు మాత్రం దురాశారాలను కీర్తించడం సంఘ విద్రోహక చర్య అని అన్నారు. మరలా ఈసమాజాన్ని ఎటు వైపుకి తీసుకు వెళ్లాలని అను కుంటున్నారని ప్రశ్నించారు. ఇటువంటి ప్రభుత్వాల పాలనలోన మనమున్నదని ఆందోళన చెందారు. వెంటనే యం.పిని పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

విశాలాంధ్ర - తెర్లాం : మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సమావేశంలో భాగంగా డిమాండు కల్పన, ఎన్.ఎమ్.ఎమ్.ఎస్. హాజరు, అవేరేజ్ వేజ్, మేన్ డేస్, ఆధార్ సీడింగ్ తదితర అంశముల పై సమీక్ష నిర్వహించిరు. ప్రజలు ఆర్థికముగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం వారే పనిని కల్పించారని దానిని దుర్వినియోగం చేసుకోకుండా చూడవలసిన బాధ్యత, ఎన్.ఎమ్.ఎస్. యాప్లో నమోదు చేసిన హాజరును డి.మస్టర్లలో సరిపోయే విధంగా చూసుకొనే బాధ్యత, డిమాండు కల్పన బాధ్యత, పనులను సక్రమముగా చేయించే బాధ్యత క్షేత్ర సహాయకునిదే అని పనులను పర్యవేక్షణ చేయవల్సిన బాధ్యత, ఎం.బుక్ నిర్వహణ మొత్తం టెక్నికల్ అసిస్టెంట్ వారిదే అని తెలియజేసారు. ఆధార్ సీడింగ్ శతశాతం పూర్తవ్వాలని, పేమెంట్ చెల్లింపులలో జాప్యం చెయ్యొద్దు అని ఏమైనా సమస్యలు ఉన్నట్లు ఐతే దృష్టికి తీసుకురావాలని అదనపు కార్యక్రమ అధికారి వారికి సూచించారు.

జీతాలు ఇవ్వండి మహాప్రభో!

విశాలాంధ్ర - పార్వతీపురం : ఎనిమిదో తేదీ ముగుస్తున్న అకౌంట్ లోజీతాలు ఇంకా చాలామంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పడలేదని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ పార్వతీపురం మన్యంజిల్లా జెఏసి ఛైర్మన్ జీవిఆర్ఎస్ కిషోర్ అన్నారు. బుధవారం ఆయనవిలేకరులతో మాట్లాడుతూ నేటివరకు జీతాలు రాకపోవడంతో పాలవాడు, ఇంటిఓనరు, కిరాణాషాపువాడు చివరకు పనిమనుషులనుండి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తప్పించుకు తిరుగుతున్న పరిస్తితి ఏర్పడిందని చెప్పారు. ముఖహాజరు నమోదు చేసుకోకపోతే మెమోలాఇచ్చేఅధికారులు మరి జీతాలు ఆలస్యంచేసిన ప్రభుత్వానికి ఏమిచేయాలని ప్రశ్నించారు. జిల్లాలో రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, పెన్షనర్లు జీతాల కోసం పడిగాపులుకాస్తున్నారని, అసలు ప్రభుత్వానికి పాలించే హక్కుఉందా అని ప్రశ్నించారు. సుమారు మూడున్నర ఏళ్లనుండి నిరీక్షణ చేస్తున్న జీపిఎఫ్ ఉద్యోగులు దాచుకున్న డబ్బులేదు, లోన్లులేవు, ఏమవుతుందో తెలియదని, ఉద్యోగుల ఎపిజీఎల్ఐ ఏమౌతుందో తెలియదని, ఎక్కడఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. సరైన సమయంలో సరైననిర్ణయం తీసుకుని కార్యాచరణ ప్రణాళిక ప్రకటన చేస్తామని చెప్పారు.

వాసవీ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా తవ్వా మోహనరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వాసవీ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ నార్త్ జోనల్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, పలు సేవా సంఘాలలో చురుకుగా పాల్గొంటున్న 'తవ్వా మోహనరావు'ను నియమించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వాసవీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దేశు వెంకట సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనలుతో రాష్ట్రంలోని 8 జిల్లాలును బలోపేతం చేస్తానని, యూత్ ఆర్గనైజేషన్ ఏర్పాటు, విద్యార్థులకు మేలు చేసే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్ట బోతున్నట్లు చెప్పారు. 'మానవ సేవే మాధవ సేవ అన్నారని, అందుకు తగినట్లుగా సేవాకార్యక్రమాలు రూపకల్పన చేస్తానని చెప్పారు.

ఇన్ఫోసిస్ కంపెనీ ప్రాంగణ నియామకాలలో ఆదిత్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహించిన ఇన్ఫోసిస్ ప్రాంగణ నియమకాలలో కళాశాల నుండి తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 218 మంది మంచి వేతనాలతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.దామోదర్‌రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫోసిస్ కంపెనీ హెచ్ఆర్ టీం విద్యా ర్థులకు వెంటనే నియమక పత్రాలను అందజేశారని తెలిపారు. ఇంతటి విజయం సాధించిన కళాశాల విద్యార్థులకు కు ఆదిత్య కళాశాలల చైర్మన్ డాక్టర్ ఏఎన్ శేషారెడ్డి, సెక్రటరీ ఎన్ సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బిఈవిఎల్ నాయుడు అభినందనలు తెలిపారని అన్నారు. నిరంతరం ఆదిత్య కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇటువంటి విజయాలు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకలకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

పన్నుల విధానం, జీఎస్టీ గురించి ప్రతి వ్యక్తి తెలుసుకోవాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పన్నుల విధానం, జీఎస్టీ ఈ-పేపర్ గురించి ప్రతి వ్యక్తి తెలుసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కేశవరావు అన్నారు. స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి జి.వీరన్న ఆధ్వర్యంలో ఆదాయ పన్ను, జీఎస్టి, ఈ పేపర్ అనే అంశంపై నేషనల్ సెమినార్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. కేశవ రావు మాట్లాడుతూ పన్నుల విధానం, జీఎస్టీ ఈ పేపర్ గురించి ప్రతి వ్యక్తి తెలుసుకోవాలని తెలిపారు. ముఖ్య వక్త బెంగళూరులోని ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ ఎం.డి. బాలకృష్ణ ఆదాయ పన్ను, జీఎస్టీ, ఈ పేపర్ విధానంపైన రెండు రోజులు ఆన్లైన్ సెమినార్ ద్వారా క్షుణ్ణంగా జీఎస్టీ పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్ల శ్రీనివాసరావు, డాక్టర్ సీవి రవీంద్రనాథ్, పి.భాస్కర్, ఆర్.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం : డిప్యూటీ మేయర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : క్రీడలు శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. బుధవారం చెల్లూరు లో ఉన్న లెప్పర్సీ మిషన్ ఒకేషనల్ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ వందరాన్ని ఆమె స్వీకరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం కాకుండా బుద్ధి వికాసానికి కూడా దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉండాలన్నారు. లెప్పర్సీ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఒకేషనల్ కళాశాల ఇప్పటికే అనేక విజయాలను సొంతం చేస్తుందన్నారు. ఇదే ఒరవడితో ముందుకు సాగి విద్యార్థులు, క్రీడాకారులు మరింత ప్రతిభను కనబరిచి సంస్థకు, కళాశాల యాజమాన్యానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో వికలాంగ సంక్షేమ శాఖ ఏడి వి.వి.జగదీష్, కళాశాల ప్రిన్సిపాల్ హెన్నా దినకర్ తదితరులు పాల్గొన్నారు.

భూహక్కుపత్రాలు శతశాతం పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రభుత్వం జగనన్న భూహక్కు పథకంద్వారా భూములు రీసర్వే చేసి అందజేస్తున్న భూ హక్కు పత్రాల పంపిణీ నూరుశాతం పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరావు తెలిపారు. రీసర్వేకు సంబంధించి ప్రతి మండలానికి ప్రత్యేకంగా నియమించిన డిప్యూటీ తహశీల్దార్ల తో బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం భూ రికార్డులను శుద్ధీకరణ చేసిన అనంతరం, భూముల రీ-సర్వే చేసి భూ హక్కు పత్రాలు తయారు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మొదటి దశలో నిర్వహించిన రీ-సర్వే అనంతరం ప్రభుత్వం నుండి వచ్చిన భూ హక్కు పత్రాలను వెంటనే భూయజమానులకు అందజేయాలని తెలిపారు. రెండు రోజులలో ఈ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ.సి.ఇ డివిజినల్ మేనేజరు మూర్తి, సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, డి.ఐ.ఒ. రామకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్తు నాశనం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : మద్యం, మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్తు నాశనం అవుతుందని ఎస్ఐ పి.నారాయణరావు అన్నారు. నెల్లిమర్ల పట్టణంలోని శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదవాల్సిన సమయంలో మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మద్యం, మత్తు పదార్థులకు విద్యార్థులు దూరంగా ఉండి చదువుపై దృష్టిసారించాలని సూచించారు.

అగ్ని బాధితులకు జనసేన నిత్యవసరాలు వితరణ

ఇల్లు కాలిపోయిన వాళ్లకి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర - పూసపాటిరేగ : అగ్ని ప్రమాద బాధితులకు జనసేన అండగా ఉండాలని మండలం, కనిమెట్ట గ్రామ పంచాయతీలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన గడదేశి అప్పన్న, రాము మరియు అప్పలరాజు కుటుం బాలను బుధవారం ఉదయం పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు అందించి విపత్కర పరిస్థితుల్లో జనసేన అండగా ఉంటుందని ఆ పంచా యతీ జనసైనికులు దుక్క అప్పలరాజు, సిమ్మన్న, నర్సింగ్, సూరిబాబు ఆధ్వర్యంలో మండల జనసేన కార్యవర్గం తెలిపింది. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జలపారి అప్పడుదొర మాట్లా డుతూ విపత్తులు నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అగ్ని ప్రమాదాలు తరుచూ సంభవిస్తున్నా సదరు భాదితుల ఇళ్లు పూర్తిగా ఆహుతి అయినంతవరకూ అగ్నిమాపక వాహనాలు ఘటనాస్థలికి చేరుకోవడంలేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే విపత్తు నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేయడానికి సన్నాహాలు చేయాలని జనసేన పార్టీ తరఫున బాధితుల సమక్షంలో డిమాండ్ చేశారు.బూర్లె విజయశంకర్ మాట్లాడుతూ బాధితులకు వెంటనే ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు బూర్లె విజయశంకర్, గుండపురెడ్డి గోవిందరావు, రమేష్, పిసిని నాగరాజు, మాదేటి ఈశ్వర్రావు, కిలారి రమేష్,దుక్క అప్పలరాజు,లంకలపల్లి వెంకటేష్, బాడిత మహేష్, పసుపులేటి మహేష్,దువ్వ గణేష్, సిమ్మన్న, అల్లాడ రాము, జగదీష్, వేల్పూరి శ్రీను, భలభద్రుని జానకీరామ్, చందు పసుపులేటి, భరత్, వెంకటేష్, జానకి, పవన్, సోని,బొట్ట హరీష్, బోట్ల నవీన్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

గెలుపు దిశగా పట్టు బిగిస్తున్న కిమిడి రామకృష్ణ నాయుడు

- రాజాం నియోజకవర్గంలో ఓటర్ల ప్రాధాన్యతపై సమ ఆలోచనలు
- యువగళం పాదయాత్ర, ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు విజయవంతంపై దృష్టి

విశాలాంధ్ర - రేగిడి : రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాజాం నియోజకవర్గం గెలుపు లక్ష్యంగా పని చేసేందుకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తో సమయుత్తమై నియోజకవర్గ పూర్వ వైభవానికి కృషి చేస్తానని రేగిడి ఆమదాలవలస మండలం మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణ నాయుడు అన్నారు. బుధవారం ఈయనతో పాటు రాజాం నియోజక వర్గం వంగర, సంతకవిటి, రాజాం, రేగిడి, మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అశోక్ గజపతిరాజును కలిసి సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కిమిడి రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ రాజాం నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్థితి గతులపై ఆయన వివరించారు. జిల్లాల పునర్వి భజనలో భాగంగా రాజాం నియోజకవర్గం సామాజిక ఓటర్ల ప్రాధాన్యతపై ఆయన విసిదీకరించారు. అనంతరం అశోక్ గజపతిరాజు మాట్లా డుతూ రాజాం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ పరిస్థితులు పార్టీ అధిష్టానానికి ఎప్పటి కప్పుడు నివేదికలు అందుతున్నట్లు వెల్ల డించారు. యువగలం పాదయాత్ర తోపాటు, రానున్న ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో పాటు రాజాం నియోజక వర్గం అభ్యర్థి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నాటి టిడిపి విజయాలను గుర్తు చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో మరోసారి టీడీపీ పార్టీ విజయానికి తమ వంతు కృషి చేయాలని అశోక్ గజపతిరాజు కిమిడి రామకృష్ణ నాయుడుతో అన్నారు.